గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 10-06-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-06-10 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-06-11 | 2022-06-12 | 2022-06-13 | 2022-06-14 | 2022-06-15 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 20.0 | 30.0 | 25.0 | 20.0 | 30.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 36.9 | 36.5 | 36.7 | 35.9 | 35.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 26.7 | 26.3 | 26.1 | 25.9 | 26.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 75 | 80 | 82 | 84 | 82 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 70 | 64 | 66 | 65 | 63 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 12.0 | 10.0 | 12.0 | 10.0 | 12.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 230 | 240 | 225 | 230 | 240 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 35-37 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 26-27 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ విత్తుటకు ఇంకా సమయమున్నందున వర్షం కురిసి నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున కళ్ళాల్లో ఉన్న ధాన్యాన్ని భద్రపరిచి పక్వ దశలో ఉన్న పండ్ల కోతలు చేపట్టాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టెబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు పోసుకొన్న రైతులు నారు పీకే వారం రోజుల ముందర కార్బోఫ్యురాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రాముల చొప్పున వెదజల్లుకోవాలి. • నారు మడులు గట్టిగ వున్నప్పుడు నారు తీత కష్టమై వేరు తెగే అవకాశం ఉన్ననందున నారు పీకే వారం రోజుల ముందర సెంటుకు 4-6 కిలోల జిప్సంను వేసుకొని ఆ తరువాత నారు తీయాలి . |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. పురుగు ఉధృతిని గమనించడానికి ప్రతి 300 చ.మీ.కు ఒకటి చొ.న. దీపపు ఎరలను అమర్చుకొని పురుగు ఉధృతిని బట్టి స్పైనోసాడ్ 0.25 మి.లీ./లీ. (లేక) ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | ప్రస్తుతం కూరగాయ పంటల్లో నల్లి మరియు యెర్ర నల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా డైకోఫాల్ 3 లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/ భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| భూమి తయారీ | • ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున లోతు దుక్కులు చేసేందుకు తగినంత తేమ ఉన్నట్లయితే రెండు మడకల రెక్క నాగలి పళ్ళ నాగలి ఉపయోగించి లోతు దుక్కులు చేసుకుని తదుపరి సబ్ సాయిలర్ తో ప్రతి 2 మీటర్లకు ఒక సాలు చేయడం వల్ల 45-60 సెం లోతు వరకు భూమి లోపలి పోరా పెకిలించబడి వర్షాకాలంలో నీరు బాగా ఇంకి తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉండే అవకాశం ఉంటుంది. |